## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ ,జగిత్యాల  శనివారం 30 నవంబర్ 2024  పేజీలు :6 వేల : 2.00


## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

# భూసేకరణ నోటిఫికేషన్ రద్దు



**మన వార్త** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వికారాబాద్ జిల్లా లగచర్ల భూసేకరణ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకుంది. ఫార్మా విలేజ్‌ల కోసం ఇచ్చిన భూసేకరణ నోటిఫికేషన్‌ను ఉపసంహరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.లగచర్లలోని 580 మంది రైతులకు చెందిన 632 ఎకరాల భూసేకరణ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. సీరియస్ కావడంతో...ఆగస్టు 1న తెలంగాణ ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ నియోజకవర్గంలో ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి వెళ్లిన కలెక్టర్ పై స్థానికులు దాడికి దిగారు. ఈ ఘటనకు సంబంధించి అనేక మందిపై కేసులు నమోదు చేశారు. ప్రభుత్వం సీరియస్ గా తీసుకుని దీనిపై కొందరిరిన అరెస్ట్ కూడా చేసింది. ఈ నేపథ్యంలో లగచర్ల భూసేకరణ నోటిఫికేషన్ ను ప్రభుత్వం తనంతట తానే రద్దు చేసుకుంది.

# మళ్లొక్క సారి పోరుబాట

## కరీంనగర్‌లో మాజీ మంత్రి కేటీఆర్




**మన వార్త** దీక్షా దివస్ స్ఫూర్తితో మరోసారి పోరుబాట పట్టాల్సిన అవసరం ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అల్గునూర్ చౌరస్తాలో నిర్వహించిన దీక్షా దివస్ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. టీఆర్ఎస్ కు జన్మనిచ్చింది కరీంనగర్ గడ్డ అన్నారు. 1971లో 11 ఎంపీ సీట్లు ఇచ్చి తెలంగాణ ప్రజలు తమ ఆకాంక్షను తెలియబర్చినా స్వరాష్ట్రం రాలేదన్నారు. 2006లో 2 లక్షల ఓట్లతో గెలిపించి పునర్జన్మను ఇచ్చిందని చెప్పారు. 'నా శవయాత్రనో.. తెలంగాణ జైత్రయాత్రనో 'అని కేసీఆర్ బైలెల్లితే అండగా నిలిచింది కరీంనగర్. మనం ఎటుపోతున్నమో తెలుసుకోవాలంటే.. ఎక్కడ మొదలైనమో తెలుసుకోవాలి'అని కేటీఆర్ అన్నారు. ఆ నాడు తెలంగాణ కల సాకారం కావడానికి అండగా నిలిచిన కరీంనగర్ గడ్డ పై నుంచి చెబుతున్నానని, మళ్లొక్క సారి పోరుబాట పట్టాల్సిన సమయం ఆసన్నమైందని కేటీఆర్ అన్నారు. కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వంపై కొట్లాడుదామని అన్నారు. 420 హామీలతో మోసం చేసిందని విమర్శించారు.దీక్షా దివస్ స్ఫూర్తితో ముందుకు సాగుదామని కేటీఆర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. అలుగునూరు తమకు పవిత్ర స్థలమని అన్నారు. కేసీఆర్ ఆనవాళ్లను ఎవరూ తుడిపేయలేరని చెప్పారు. కేసీఆర్ అంటే పేరు కాదు తెలంగాణ పోరు అని అన్నారు. కార్యక్రమంలో మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మేయర్ సునీల్ రావు, మాజీ ఎమ్మెల్యే లు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని అభినందించిన పోలీస్ కమిషనర్ అభిషేక్ మోహంతి



**మన వార్త** 10 తులాల బంగారు ఆభరణాలుబాధిత మహిళకు అప్పగించిన గంగాధర ఎస్సై, అతని సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి అభినందించారు. గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన హీనా పర్వీన్ బుధవారం కరీంనగర్ నుంచి ఆటోలో స్వగ్రామమైనలక్ష్మీ దేవిపల్లికి బయలుదేరింది.తన బ్యాగు పోయిందని పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు రికవరీ చేసి అప్పజెప్పారు.

# త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు..



**మన వార్త** ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు త్వరలో వస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడడం వల్ల వేడి వేడి పదార్థాలు కరిగి క్యాన్సర్‌కి కారణం అవుతున్నాయని తెలిపారు. ప్రతి ఊరిలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ఫంక్షన్‌లో స్టీల్ వాడాలని సూచించారు. నేను ఎక్కడికి వెళ్ళినా స్టీల్‌ప్లేట్ తీసుకుపోయి అందులోనే తింటున్న అని తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు వస్తున్నాయిని తెలిపారు. కోతులతో పంటలకు ఇబ్బందులు అవుతున్నాయని అన్నారు. కోతుల సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు మాస శివరాత్రి సందర్భంగా హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో వీరభద్ర స్వామిని దర్శించుకున్న పొన్నం స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి గోమూత్రం సమర్పించారు. కొత్తకొండలోని కొండపై ఉన్న పురాతన వీరభద్ర స్వామి ఆలయ మెట్లపై రూ.10 లక్షలతో శంఖుస్థాపన చేశారు. గ్రామంలో నూతన ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి ప్రతి ఒక్కరూ కృతజ్ఞతతో ఉండాలన్నారు. తెలంగాణ సాధన కోసం ఎంతో మంది బలిదానాలు చేశారని, ప్రజలంతా ఉద్యమించారన్నారు.

# డాక్టర్.. క్రిమినల్ గా మారాడు

## పోలీస్ అవతారంలో హైదరాబాద్ వ్యాపారి కిడ్నాప్




**మన వార్త** డబ్బు.. డబ్బు.. కష్టపడి సంపాదించటం మానేసి.. అడ్డదారిలో కోట్లకు కోట్లు సంపాదించాలనే ప్లాన్ వేశాడు.. ఈ ప్లాన్ వేసింది కూడా ఓ మెడికల్ స్టూడెంట్..బాగా చదివి డాక్టర్ సీటు తెచ్చుకున్నాడు.. కాలేజీలో జాయిన్ అయ్యాడు.. అక్కడే కథ అడ్డం తిరిగింది. చెడు అలవాట్లకు బానిస అయ్యాడు.. డాక్టర్ విద్యను మధ్యలోనే మానేశాడు.. డబ్బు కోసం క్లీనిక్ పెట్టాడు.. అది కూడా ఎత్తేశాడు.. ఆ తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారం.. మనోడికి ఉన్న అలవాట్లకు అది కూడా దివాళా తీసింది.. దీంతో డాక్టర్ కావాల్సిన వాడు.. క్రిమినల్ అయ్యాడు.. ఓ వ్యాపారిని కిడ్నాప్ చేశాడు.. హైదరాబాద్ సిటీలోనే సంచలనంగా మారిన ఈ ఘటన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..కొరివి ధనరాజ్.. అలియాస్ అర్జున్. డాక్టర్ విద్యను మధ్యలోనే వదిలేసి.. క్రిమినల్ గా మారాడు. ఈజీ మనీ కోసం.. ఓ వ్యాపారిని కిడ్నాప్ చేశాడు. హైదరాబాద్ సిటీ శివార్లలో మంచి ప్లాట్లు.. అపార్ట్ మెంట్స్ ఉన్నాయంటూ ఓ అమ్మాయితో నారాయణ అనే వ్యాపారికి ఫోన్ చేయించారు. అతను నిజమే అనుకుని.. 2024, నవంబర్ 21వ తేదీన ఆదిబట్లకు పిలిపించారు. వాళ్లు చెప్పిన స్పాట్ కు వెళ్లిన వ్యాపారి నారాయణను.. ఎస్సై దుస్తుల్లో ఉన్న క్రిమినల్ డాక్టర్ అర్జున్ అండ్ గ్యాంగ్ కిడ్నాప్ చేసింది.వ్యాపారి నారాయణను కారులో ఎక్కించుకున్న అర్జున్ గ్యాంగ్.. సిటీలో తిప్పుతూ బెదిరించారు. 3 కోట్ల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంత డబ్బు లేదని చెప్పటంతో.. కోటి రూపాయలకు దిగారు.. అంత కూడా లేదు అనటంతో 20 లక్షలకు బేరం కుదుర్చుకున్నారు. ఇప్పటికి ఇప్పుడు ఆ 20 లక్షల డబ్బు ఇవ్వలేను అని చెప్పటంతో.. నాలుగు బాండు పేపర్లపై సంతకాలు చేయించుకున్నారు. పోలీసులకు చెబితే అమ్మాయిలతో ఉన్న నీ ఫొటోలు బయటపెడతానని.. మీ బంధువులకు చెబుతానని.. సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానంటూ బెదిరించాడు. ఈ ఘటనతో షాక్ అయిన వ్యాపారి నారాయణ.. నవంబర్ 23వ తేదీన ఆదిబట్ల పోలీసులకు కంప్లయింట్ చేశాడు. విచారణ చేసిన పోలీసులు.. మాస్టర్ మైండ్ కొరివి ధనరాజ్ అలియాస్ అర్జున్ ను అరెస్ట్ చేశారు. అతనికి సహకరించిన మరో నలుగురిని అరెస్ట్ చేశారు. వీళ్లందరూ పోలీసులుగా నటించటానికి కావాల్సిన పోలీస్ డ్రస్సులను ఆన్ లైన్ లో కొనుగోలు చేశారు. ఓ డమ్మీ తుపాకీని కూడా కొనుగోలు చేశారు. పోలీస్ విచారణలో.. పోలీస్ దుస్తులు, డమ్మీ తుపాకీ, ఓ కత్తి, బాండు పేపర్లు, షూస్ అన్నింటినీ స్వాధీనం చేసుకున్నారు.కిడ్నాప్, బెదిరింపుల సెక్షన్ల కింద వీరిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు పోలీసులు. ఈజీ మనీ కోసం.. జల్సాల కోసం డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతోనే ఈ కిడ్నాప్ చేసినట్లు చెబుతున్నారు పోలీసులు. మొత్తానికి సిటీలో క్రిమినల్ డాక్టర్ కిడ్నాప్ కథ సంచలనంగా మారింది.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


# కూకట్ పల్లిలో భారీ చోరీ

## బంగారం, నగదు ఎత్తుకెళ్లిన దొంగలు




కూకట్ పల్లిలోని జయనగర్ లో భారీ చోరీ జరిగింది. నవంబర్ 28న రాత్రి ఓ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టిన దొంగలు..బీరువా తాళం ఇరగ్గొట్టి 80 తులాల బంగారం, 2 లక్షల నగదును ఎత్తుకెళ్లారు.బాధితుల ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు ఇంటిని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అంతరాష్ట్ర దొంగల ముఠా పనా? లేక ఎవరు చేశారు అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. కూకట్ పల్లి డివిజన్లో ఈ మధ్యకాలంలో సరైన పెట్రోలింగ్ లేకపోవడం వల్లే ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. గతంలో సమయానికి పెట్రోలింగ్ వాళ్ళు వచ్చే వాళ్ళని ఈ మధ్యకాలంలో పెట్రోలింగ్ అనేది కనబడలేదని చెబుతున్నారు. ఈ మధ్య కాలంలో చాలా ఇలాంటి సంఘటనలు చాలా జరిగాయని..అయితే ఆలస్యంగా వెలుగులోకి రావడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆలస్యంగా సమాచారం ఇవ్వడం వెనక మతలబు ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పేదలలో అత్యంత పేదలకు మాత్రమే డబల్ బెడ్ రూమ్ ఇల్లు అందాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 29( మన వార్త ప్రతినిధి)**

పేదలలో అత్యంత నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ జిల్లాలో నెలకొన్న భూ సమస్యలపై ఆర్డీవోలు, జిల్లా అధికారులు జిల్లాలోని అందరు తాసిల్దారుల తో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కొత్తగూడెం లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ, అశ్వరావుపేట, చర్ల మండలాల్లో డేటా ఎంట్రీ పురోగతిపై అసహనం వ్యక్తం చేశారు. కరకగూడెం చర్ల మండలాలు ఆరు మూల ప్రాంతాల్లో ఉండటం, విద్యుత్ అంతరాయం, నెట్వర్క్ సమస్య డేటా ఎంట్రీ ఆపరేటర్ల కొరత ఉన్నందువలన బూర్గంపాడు మండలం డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత కరకగూడెం చర్ల మండలం డేటా ఎంట్రీ ప్రక్రియను చేపట్టాలని, భద్రాచలం ఆర్డీవో ని పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలో పూర్తి అయిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు లబ్ధిదారులు ఎంపిక కు తాసిల్దారులు అందరూ క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో పర్యటించి పేదలలో అత్యంత పేద వాళ్లకు మాత్రమే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలతో జీవనం సాగిస్తున్న ఒంటరి మహిళలు, వితంతువులు, గుడిసెలలో జీవనం సాగిస్తున్న వారిని గుర్తించాలన్నారు. తాసిల్దారులందరూ ఈరోజు తమ పరిధిలోడికి వచ్చిన దరఖాస్తులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి, పేదవారిని గుర్తించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. తాసిల్దారులు గుర్తించిన పేదవారిని ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో విచారించి తుది జాబితా సిద్ధం చేయాలని కొత్తగూడెం భద్రాచలం ఆర్డీవో లను ఆదేశించారు, లబ్ధిదారుల ఎంపికలో అధికారులు ఉద్యోగస్తులు ఎటువంటి పైరవీలు లేదా అవకతవకలకు పాల్పడిన ఉపేక్షించేది లేదు అని కలెక్టర్ హెచ్చరించారు, జిల్లాలో ఎవరైనా గిరిజనేతరులకి విభజన పేరుతో పట్టా మార్పు లేదా భూమి అమ్మకానికి అధికారులు సహాయం చేస్తే వారిని సస్పెండ్ చేయడంతో పాటు వారి మీద క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.

## భారత్ సంచార్ నిగం లో దొంగలు పడ్డారు




**జహీరాబాద్, నవంబర్ 29 (మన వార్తా):** భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) జహీరాబాద్ కార్యాలయంలో గురువారం రాత్రి దొంగలు పడ్డట్లు బిఎస్ఎన్ఎల్ సబ్ డివిజన్ ఇంజనీర్ గోపి తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం జాతీయ రహదారి 65 ప్రక్కన గల బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ప్రధాన ద్వారం తలుపుల తాళం తో పాటు కార్యాలయం లోపలి తలుపుల తాళాలను దొంగలు పగుల గొట్టారని అన్నారు. కార్యాలయాన్ని గ్రౌండ్ నుండి మొదటి అంతస్తు లోకి ఈ మధ్యనే షిఫ్ట్ చేశామని, కేబుల్, ఇతర వస్తువులు ఎక్కడికక్కడ సరిగ్గా సరిచేయక పోవడం తో దొంగతనానికి గురి అయిన వస్తువులను ఇంకా గుర్తించలేదన్నారు. దొంగలు పడిన విషయాన్ని జహీరాబాద్ పోలీసు అధికారులకు, బిఎస్ఎన్ఎల్ ఉన్నత అధికారులకు సమాచారం ఇచ్చామని అన్నారు. పూర్తి విచారణ అనంతరం దొంగతనం అయిన వస్తువుల వివరాలు తెలుస్తాయని అన్నారు. దొంగతనం అయిన విషయాన్ని మన వార్తా దిన పత్రిక కు తెలిపిన వారిలో ఎస్డిఈ గోపితో పాటు జూనియర్ ఇంజనీర్ కిషోర్ ఉన్నారు.

## సంగారెడ్డి కి తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు




**జహీరాబాద్, నవంబర్ 29 (మన వార్తా):** బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన తెలంగాణ దీక్షా దీవస్ కార్యక్రమానికి జహీరాబాద్ ఎమ్మెల్యే కె మాణిక్ రావు, డిసిఎమ్మెస్ ఛైర్మన్ శివకుమార్ లు వెళ్ళారు. సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తో పాటు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పట్టణ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు నామా రవికిరణ్, నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్ళారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**నవంబర్29బీ హనుమకొండ జిల్లాబీ సంగెం మండలం.(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం సంగెం మండల కేంద్రంలోని రైతు వేదికలో సంగెం మరియు 17 వ డివిజన్ కి చెందిన అర్హులైన 54 మంది లబ్ధిదారులకు 16 లక్షల 500 రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం అర్ ఎఫ్ పేద ప్రజలకు వరమని. గతంలో ఎమ్మెల్యే,ఎంపిల కార్యాలయాల వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాచేవారని నేడు లబ్దిదారులకు నేరుగా అందజేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పార్టీలకు అతీతంగా పంపిణీ చేసామని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయాకపోతే పోరాటాలకు సిద్ధం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి




**-దేశానికి ఎర్రజెండానే ప్రత్యామ్నాయం..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 29 (మన వార్త ప్రతినిధి)**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సుజాత నగర్ మండల మహాసభలు స్థానిక వేపల గడ్డ గ్రామంలో సీతారాం ఏచూరి నగర్ గుగులోత్ ధర్మ ప్రాంగణంలో నిర్వహించారు. మహాసభలకు ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరై మాట్లాడుతూ దేశానికి కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం అని కమ్యూనిస్టుల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రజా పునాదిని విస్తరింపజేసేలా, వామపక్ష ప్రజాతంత్ర సంఘటన నిర్మాణం లక్ష్యంగా పార్టీ నిర్మాణం పటిష్టం చేయడానికి అన్ని స్థాయిల్లో కార్యకర్తలు పని చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలతో పాలన సాగిస్తున్నాయన్నారు. బిజెపి,ఆర్ఎస్ఎస్ తదితర హిందూ మతోన్మాద శక్తులు వామపక్ష నాయకుల పైన, ప్రజాతంత్ర వాదుల పైన దాడులు చేస్తున్నారని ఈ తరుణంలో వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టే విధంగా పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసుకోవాలని సూచించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ప్రభుత్వమనీ, కార్పోరేట్లకు పన్ను మినహాయింపులిస్తూ, పేదల నుండి పెద్ద మొత్తంలో పనులు వసూలు చేస్తున్నారని అన్నారు. అదానీని కాపాడటం కోసం మోడీ ఉవ్విళ్లూరుతున్నారు అని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో, నిత్యవసర వస్తువుల ధరలు, ఇంధన ధరలు పెరిగిపోతున్నాయని, నిరుద్యోగం,పేదరికం, అవినీతి, దోపిడీ, పీడన, అసమానతలు తీవ్రంగా పెరిగిపోతున్నాయన్నారు. పేదలు, అభివృద్ధికి అత్యంత దూరంగా ఉన్న దళితులు, గిరిజనులు, ఇతర వెనుకబడిన సామాజిక తరగతులకు చేస్తున్న అన్యాయం, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ సంపద, వనరులను దోచిపెడుతున్న తీరును ఎండగట్టారు. మరోవైపు ఉపాధి హామీ నిధుల్లో కోత విధిస్తూ నిర్వీర్యానికి కుట్ర పన్నిందని దుయ్యబట్టారు. జిల్లాలో మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. నీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి, రైతులకు సాగు నీరు అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్యారంటీల పేరుతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. ఇల్లు లేని పేదలందరికీ ప్రభుత్వ ఇండ్లు ఇవ్వాలని, ఇండ్ల స్థలం లేని పేదలందరికీ ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు.

## దీక్ష దివస్ సందర్భంగా మాజీ మంత్రి వనమా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 29 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సుమారు 500 బైకులతో సూపర్ బజార్ సెంటర్ నుండి పోస్ట్ ఆఫీస్ మీదుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వరకు భారీగా సాగిన ర్యాలీ ర్యాలీకి భారీగా తరలివచ్చిన కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దీక్ష దివాస్ కార్యక్రమం ఇంచార్జ్ రాజ్యసభ సభ్యులు శ్రీ వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారుఈ ర్యాలీలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు మాజీ ఎమ్మెల్యేలు శ్రీమతి హరిప్రియ నాయక్ శ్రీ మేచ్చా నాగేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్ గారు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నరు.

## మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న మూడు రోజుల రైతు పండుగ రైతు సదస్సు కు విశేషమైన ఆదరణ



మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న మూడు రోజుల రైతు పండుగ, రైతు సదస్సుకు విశేషమైన ఆదరణ లభిస్తుంది. సదస్సు రెండవ ఉమ్మడి జిల్లా రైతులతోపాటు చుట్టు పక్కల జిల్లాల నుండి రైతులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు రాష్ట్ర నీటి పారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసుధన్ రెడ్డి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, అచ్చంపేట శాసన సభ్యులు డా. వంశి క్రిష్ణ, నారాయణపేట శాసన సభ్యులు పర్ణిక రెడ్డి, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాష్ట్ర రైతు సంఘాల అధ్యక్షుడు కోదండ రెడ్డి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, కమిషనర్ గోప.

## కడ్తాల్ లో దీక్ష దివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**నవంబర్ 29 మన వార్త ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ బీఆర్ఎస్ పార్టీ దీక్ష దివాస్ కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే, ఈ మేరకు ఇవాళ కడ్తాల్ మండలంలోని గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగరేశారు. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా మారిస్తే నేటి కాంగ్రెస్ పాలనలో రేవంత్ సర్కార్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని అన్నారు. ఇవాళ రాష్ట్రంలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలో ఫెయిల్ అయిన సర్కార్ ఏదైనా ఉందంటే అది రేవంత్ సర్కారే అని మండిపడ్డారు. ఇవాళ ఏ వర్గం ప్రజలను అడిగిన మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. నాటి ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకొని కేసీఆర్ చేపట్టిన దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సాధనలో దీక్ష దివాస్ ఎంత ముఖ్య పాత్ర పోషించిందో, నేడు రేవంత్ సర్కార్ ని గద్దె దించేందుకు దీక్ష దివాస్ అంతే ముఖ్యపాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ పిఏసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ యాదయ్య హరిచంద్ నాయక్ సులోచన సాయిలు శ్వేతాబునాద్ భాగ్యమ్మ జంగయ్య మాజీ ఎంపిటిసిలు మంజుల చంద్రమౌళి మాజీ డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ జంగయ్య లక్ష్మణాచారి నరసింహ కృష్ణ వెంకటేష్ వినోద్ మహేష్ శ్రీను అంజి జెడిఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ యాదయ్య మల్లేష్ పవన్ జంగయ్య రమేష్ సురేష్ శ్రీకాంత్ సాయి హంజాద్ కృష్ణయ్య పాండు రాజు గణేష్ లింగం పవన్ వెంకటయ్య మహేష్ రాజశేఖర్ సుమన్ జగన్ సక్రు గణేష్ మురళి భాస్కర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పండుగ....మా ప్రభుత్వం చేతల ప్రభుత్వం...




గండీడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పిఏసీయస్)ఆధ్వర్యంలో పిఏసిఎస్ చైర్మన్ గిరిమోని లక్ష్మీనారాయణ అధ్యక్షతన. ప్రభుత్వం చేపట్టిన రైతుల పండుగ సందర్భంగా సమావేశం నిర్వహించి. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఒక సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ పథకాల గురించి. గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ. మా ప్రభుత్వం చేతల ప్రభుత్వం. వరి ధాన్యం కొనుగోలు. సన్న వడ్లకు 500 ల బోనస్. 2 లక్షల లోపు రైతులకు రుణమాఫీ. 2 లక్షల లోపు మిగిలిపోయిన సుమారు 41 వెయ్యి రైతులకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని. మిగిలిపోయిన రైతులకు. నవంబర్ 30 తారీఖున అమిస్తాపూర్ సభలో ముఖ్యమంత్రి. గౌ. శ్రీ రేవంత్ రెడ్డి అనౌన్స్ చేయనున్నారని. అదేవిధంగా. డిసెంబర్ మాసంలో ఎకరాకు 7500 రైతు భరోసా ఇస్తున్నారని. తెలిపారు. చైర్మన్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ. రైతులందరూ. తమ వరి ధాన్యాన్ని. సహకార సంఘాల ద్వారా ప్రభుత్వానికి అమ్ముకోవడం వలన రైతులకు మేలు జరుగుతుందని. బయటో బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటే రైతులు నష్టపోతారని. ప్రభుత్వం సన్నబడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తుంది. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ మాట్లాడుతూ. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలపడం మనందరి బాధ్యతగా భావించి. ప్రతి ఒక్కరూ ప్రజలకు సంక్షేమ పథకాల గురించి తెలియపరచాలని. సూచించారు. చాలామంది ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలియజేయడం లేదు కనుక కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ గ్రామాలలో ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరించాలని తెలిపారు. సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థలలో విజయం చేకూర్చే విధంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు పకడ్బందీగా. ప్రభుత్వ పథకాల గురించి. ప్రజలకు వివరిస్తూ పనిచేయాలని. కోరారు. రెండు మండలాల లోని ఎస్టి హాస్టల్. కేజీబీవీ స్కూల్ ను సందర్శించి. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

## బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మితగా తనిఖీ



**-జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్..**

**హుజూర్ నగర్ నవంబర్ 29 మన వార్త**

హుజూర్ నగర్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆకస్మితంగా సందర్శించారు .తనిఖీల్లో భాగంగా పదవ తరగతి విద్యార్థులను తరగతి గదిలో భౌతిక శాస్త్రం పై ప్రశ్నలను వేస్తూ సమాధానాలు రాబట్టారు .పిల్లలు చక్కటి సమాధానాలు ఇవ్వడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. తదనంతరం మధ్యాహ్న భోజన ఉపయోగించే బియ్యం మరియు వంట సామాగ్రిని వన్డే అటువంటి కూరగాయలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జయప్రద మరియు ఉపాధ్యాఇనులు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీ జనార్దన్ రెడ్డి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని కూల్చివేయడం కోసం కలెక్టర్ కి తెలియపరిచారు. తప్పనిసరిగా అట్టి శిథిలావస్థ లో ఉన్న భవనాన్ని త్వరలో కూల్చివేయడానికి అనుమతి ఇస్తానన్నారు.పూర్తి స్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం



**జహీరాబాద్, నవంబర్ 29 (మన వార్తా):** జహీరాబాద్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఆయా కేసులలో పట్టుబడిన వాహనాలను వేలం వేస్తున్నట్లు జహీరాబాద్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ మీడియాకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ మెదక్ జిల్లా సంగారెడ్డి గారి ఆదేశాల మేరకు ఎన్డిపిఎస్ కేసులకు సంబంధించి జప్తు చేసిన ద్విచక్ర, మూడు చక్రాల, నాలుగు చక్రాల వాహనాలను తేది 2 డిసెంబర్ 2024 న, మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషములకు జహీరాబాద్ ఎక్సైజ్ కార్యాలయంలో వేలం వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు వేలం పాటలో పాల్గొనవసిందిగా కోరారు.

## నిరుపేద కుటుంబానికి హమీద్ బియ్యం వితరణ



**గంభీరావుపేట నవంబర్ 29 మన వార్త ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆదేశాల మేరకు గంభీరావుపేట మండల కేంద్రము లో మార్కెండయ కాలానికి చెందిన ఇరవేణి గంగయ్య 45 గుండె పోటు తొ గత వారం రోజుల క్రితం మృతి చెందారు, విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి హమీద్ మనసు చెల్లించి మానవతా దృక్పథంతో అట్టి నిరుపేద కుటుంబానికి తృణప్రాయంగా 25 కేజీల సన్నబియ్యాన్ని వితరణగా ఆ కుటుంబానికి ఇవ్వడం జరిగింది గంగయ్య కుటుంబానికి అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని భరోసా కల్పించారు, ఇట్టి కార్యక్రమానికి సోషల్ మీడియా కన్వీనర్ గౌరీ శంకర్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కోటలింగం, సీనియర్ నాయకులు బంగ్లా రాజు గౌడ్లంగం రాజులు, యువ నాయకులు రాజశేఖర్, లక్కం నాంపల్లి,యండి తాహేర్ మరియు తదీతరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ ప్రెస్ మీట్ అంశాలు



**గంభీరావుపేట నవంబర్ 29 మన వార్త ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం 28, 29, 30 తేదీల్లో రైతుల పండుగ నిర్వహిస్తోంది. 30న అమిస్తాపూర్ మహబూబ్ నగర్ జిల్లలో నిర్వహించే రైతు పండుగ మహా సభ ను విజయవంతం చేయగలరు. రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరు.

## దీక్ష దివాస భారీగా తరలి వెళ్ళిన బీ ఆర్ఎస్ శ్రేణులు..



**జమ్మికుంట, నవంబర్ 29( మన వార్త):**


బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు జమ్మికుంట బీ ఆర్ ఎస్ అర్బన్ పార్టీ అధ్యక్షుడు టంగుటూరి రాజకుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో జరిగిన దీక్ష దివాస్ కార్యక్రమానికి జమ్మికుంట గులాబీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలు నెమరువేస్తూ నాయకులు కార్యకర్తలు జై తెలంగాణ జై జై కెసిఆర్ అంటూ నినాదాలు చేశారు. అలుగునూరు దీక్ష దివాస్ తరలివెల్లగా జమ్మికుంట పట్టణం నాయకులు కార్యకర్తల తో గులాబీమయమైంది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ పి పి సత్యనారాయణ రావు ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పొనగంటి సంపత్, మనోహర్ రావు , ముద్రగడ నవీన్ ,వార్డు కౌన్సిలర్లు ,30 వార్డుల అధ్యక్షులతో పాటు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## దీక్షా దివాస్ కు భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

**హుజురాబాద్, నవంబర్ 29( మన వార్త ప్రతినిధి):**

అల్లునూరులో శుక్రవారం జరిగిన దీక్షా దివాస్ కార్యక్రమానికి హుజురాబాద్ పట్టణం 30 వ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దీక్షా దివాస్ కార్యక్రమం తెలంగాణ ప్రజలు మర్చిపోలేని ముఖ్యమైన ఘట్టమని 30వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు గుర్తు చేశారు. ఆనాడు అలుగునూర్ లో జరిగిన ఆ సంఘటనతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంకురార్పణ జరిగి పునాదులు పడ్డాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 30 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు తో పాటునాయకులు దిల్ శ్రీనివాస్, ఎర్ర రాజ్ కుమార్, ఎర్ర శ్రీధర్, ఎర్ర సంపత్, పూసల శేషాద్రి రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.


## బీ ఆర్ ఎస్ రాష్ట్ర కమిటీ దెబ్బకు కన్ను తెరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం..



**జమ్మికుంట, నవంబర్ 29( మన వార్త):**

రాష్ట్రంలో గురుకుల విద్యార్థుల వరస మరణాలు నేపథ్యంలో బీ ఆర్ ఎస్ వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో డి ఎస్ ఎస్ భవనం ముట్టడించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మేలుకొని కమిటీని ఏర్పాటు చేసి ప్రతి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని సీఎస్ శాంతి కుమార్ ఉత్తర్వులు జారీ చేసిందని బీ ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ అప్పని ఒక ప్రకటనలో తెలిపారు. పాలించడం చేతగాని ప్రభుత్వాన్ని ప్రజాపాలన పేరుతో కొనసాగించడం సిగ్గుచేటన్నారు. విద్య రంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించే విధంగా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటని, ఇప్పటికే రాష్ట్రంలో అన్ని రంగాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యా వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసినట్టుగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పరిపాలన ఉందని ఎద్దేవా చేశారు. పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యారంగంలో అభివృద్ధి చెందే దిశగా ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ అవుతూ విద్యార్థులు విలవిలలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుచోట్ల వరుస మరణాల నేపథ్యంలో తల్లిదండ్రులు పూర్తిగా ఆవేదనలకు గురవుతున్నారని, వారికి అండగా నిలిచిన బీ ఆర్ ఎస్ వి విద్యార్థి విభాగం నాయకులపై నిర్బంధాలను గురిచేసిన ప్రభుత్వానికి నాడు స్వరాష్ట్రం కోసం ఉమ్మడి రాష్ట్రంలోనే అనేక ఇబ్బందులను జైలు జీవితాలను గడిపి స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన విద్యార్థి ఉద్యమ నాయకులను అణిచివేయాలనుకోవడం దుర్మార్గపు చర్య అని అన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు ఇకనైనా భరోసా కల్పించి వారికి అండగా నిలిచే విధంగా ప్రభుత్వ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేడు మొలంగూర్ లో పౌర హక్కుల దినోత్సవం



**-తహసిల్దార్: బత్తుల భాస్కర్..**

**శంకరపట్నం:నవంబర్ 29 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో నేడు పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ బత్తుల భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండు గ్లాసుల పద్ధతి వీడనాడి, అంటరానితనం,కుల వివక్ష పల్లెల్లో ఇంకా పెచ్చుమీరుతుండటంతో,దాని నిర్మూలనకు ఈ పౌర హక్కుల దినోత్సవంలో అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కావున మండలంలోని అన్ని శాఖల అధికారులు,మాజీ ప్రజాప్రతినిధులు,దళిత సంఘం నాయకులు, అంబేద్కర్ వాదులు, స్వచ్ఛంద సేవ సంస్థ నాయకులు గ్రామస్తులు పాల్గొనాలని కోరారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు సన్మాన కార్యక్రమం



**గంభీరావుపేట నవంబర్ 29 మన వార్త ప్రతినిధి**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మల్లారెడ్డిపేటలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు అజయ్ కుమార్ ,సతీష్ మరియు శివరామ కిరణ్ ప్రాథమిక పాఠశాల మల్లారెడ్డిపేట ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పాతూరి రజిత ప్రధానోపాధ్యాయులు జక్కుల యశ్పాల్, ఉపాధ్యాయులు చీకట్ల రాజు సాంబారి లక్ష్మీనారాయణ, శిరీష భార్గవి, శ్యామల సిఆర్పి మహేష్ మరియు ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ దస్తగిరి , తల్లిదండ్రులు మరియు విద్యార్థులు అందరూ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## డిసెంబర్ 01న సింహగర్జన తో మాలల సత్తా చూపిస్తాం



**-తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్..**

**ఉప్పల్, మన వార్త, నవంబర్ 29**

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ, వాటిపై పునః సమీక్ష జరుపాలని నిరసిస్తూ తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న సంగతి విదితమే. శుక్రవారం రోజున పాదయాత్ర ఉప్పల్ చేరుకుని ముగిసింది. ఈ సందర్భంగా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భాన్ని పురస్కరించుకుని పిల్లి సుధాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ మనువాదులు ఆడుతున్న నాటకంలో మాదిగలు పావులుగా మారారని దుయ్యబట్టారు. ఎస్సీ వర్గీకరణ మాదిగల విజయం కాదని మనువాదుల కుట్రగా అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రంలో మాలలు అతి పెద్ద రెండో సామాజిక వర్గమని తెలిపారు. అసత్య ఆరోపణలతో మాలల అస్తిత్వాన్ని దెబ్బతీయలేరని హెచ్చరించారు. డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో హక్కుల సాధనకై సామాజిక ఉద్యమాలు నిర్మిస్తామని చెప్పారు. మాలలు ఆత్మగౌరవానికి ప్రతీక అని వివరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, రాష్ట్ర నాయకులు చిప్పల నర్సింగ్ రావు, చంద్రశేఖర్, నీరుడు అంజన్ కుమార్, ఉప్పల్ మాల సంఘాల ప్రతినిధులు మాస శేఖర్, బింగి శ్రీనివాస్, తుమ్మల సందీప్ భూషన్, కోంద్ర లింగస్వామి, పురుషోత్తం, రామచంద్రం, శ్రీనివాస్, నీరుడు రాంబాబు, నవీన్, ఈశ్వర్, సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...




**ఇల్లంతకుంట నవంబర్: 29 (మనవార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో రైతులకు రుణమాఫీ చేశామని ఆనందాలు పంచామని సంబరాలను నిర్వహించారు.రైతులకు అన్ని విధాలుగా మేలు చేయడమే వారిని అగ్రగామిగా నిలబెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐ రెడ్డి చైతన్య-మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నిరంతరం విద్యుత్ సరఫరా అందించామని,అదేవిధంగా సాగునీటి కోసం కాలువల ద్వారా నీటిని విడుదల చేశామన్నారు.రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని,రైతు కోసం గిట్టుబాటు ధర కూడా పెంచి వారి కి బాసటగా నిల్చామన్నారు.రైతులు పండించిన వరి ధాన్యం మార్కెట్ కమిటీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి కొనగోలు కేంద్రాల ద్వారా,ప్రతి గింజ కొనుగోలు చేశామన్నారు.అదేవిధంగా సన్నవడ్లకు బోనస్ అందించి రైతుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి నిలిచారన్నారు.రైతుల కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు మన ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి జగిత్యాల పేద యువతి పెళ్ళికి చేయూత



**జగిత్యాల, నవంబర్ 29 (మన వార్త ప్రతినిధి సాకేత)**

స్థానిక జగిత్యాల కి చెందిన “మంద చిలకవ్వ - కీ.శే. రత్నయ్య” కూతురు “మానస”అనే తండ్రి లేని పేద యువతి వివాహం నిశ్చయం అయ్యింది. ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడం వలన వారి బంధువులు సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకురావడం జరిగింది.అలాగే వీలైన సహాయం కోసం అర్థించడం జరిగింది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా దివ్య అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో సంస్థ ద్వారా తక్షణమే స్పందించి భక్తులు కుంకుమళ్ళ నరేందర్ - అనిత ఆర్థిక సహకారంతో అమ్మాయి వివాహం నకు కావలసిన ముఖ్య వస్తువులైన దాదాపు 14,000 రూపాయల విలువ గల బంగారు మంగళ సూత్రం , వెండి మెట్టెలు, పెళ్లి చీర , మంగళ హారతి సెట్, కన్యాదాన తాంబూలం మరియు చెంబు, స్టీల్ బిందె , ప్లేట్లు , గ్లాసులు తదితర వస్తు సామాగ్రిని, అలాగే 25 బియ్యం ను ఈ రోజు అందచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, వంగల లక్ష్మీనారాయణ , సామ సునీల్ , పిప్పరి ఆంజనేయులు , రాజశేఖర్ , హన్మాండ్లు , శ్రీకాంత్ మరియు మహిళా సభ్యులు శ్రీలత, రజిత , లక్ష్మి , సుపద , నాగరాణి , భాగ్యలక్ష్మి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవస్థాన గుట్టపై కళ్యాణ మండపం నిర్మాణానికి పూజ



**శంకరపట్నం:నవంబర్ 29 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కొత్తగట్టు శ్రీ మత్స్యగిరీంద్రస్వామి దేవస్థానం గుట్టపై నూతన కళ్యాణ మండపం నిర్మాణం కోసం శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, కొత్తగట్టు గ్రామ శాఖ అధ్యక్షులు తాటిచెర్ల తిరుపతి, సీనియర్ నాయకులు కోరెం రాజిరెడ్డి,గరిగే ప్రభాకర్, ఉడిగే తిరుపతి,మచ్చయ్య,జనగాం రాజయ్య, డైరెక్టర్లు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా సాయి వర్మ



**ఇల్లంతకుంట నవంబర్: 29 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం జవారిపేట గ్రామానికి చెందిన సాయి వర్మను.మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ తెలియజేసి.నియామక పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.సాయి వర్మ మాట్లాడుతూ,నా నియమాకానికి సహకరించిన మానకొండూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి,వీరందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలి



**శాయంపేట మన వార్త (నవంబర్ 29)**డిసెంబర్ 1న హైదరాబాదులో జరిగే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని మాల మహానాడు మండల నాయకులు పిలుపునిచ్చారు. వారు శుక్రవారం మాలల సింహ గర్జనకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేపట్టరాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను భగ్నం చేయాలని కోరారు. మాలల అభ్యున్నతి కోసం జాతి కోసం ప్రతి ఒక్క మాల వ్యక్తి సభకు హాజరు కావాల్సిందిగా కోరారు. కొంతమంది నాయకులు తమ స్వలాభం కోసం వర్గీకరణ అనే అంశాన్ని తెరమీదకి తీసుకొచ్చి కుటిల రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఎస్సీ ఉప కులాలను విడగొట్టి రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్నారని అన్నారు. మండలంలోని మాలలు అందరూ ఏకమై సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బలిజే నరసింహరాములు, కాలేశ్వరం నరసింహ రాములు, కర్ణాకర్, సమ్మయ్య, సురేష్, సాంబరాజు, ప్రతాప్, వెంకట్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలియజేయాలి..



**-బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు...**
**హుజురాబాద్, నవంబర్ 29( మన వార్త ప్రతినిధి):**
బిజెపి ముఖ్య కార్యకర్త సమావేశ%శీ% హుజురాబాద్ బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి అధ్యక్షతన హుజురాబాద్ పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనేక రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు తెలియజేయడం కోసం డిసెంబర్ 2,3 తేదీలలో హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా బైక్ ర్యాలీ చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 5న హుజురాబాద్ పట్టణంలో బహిరంగ సభ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను ప్రజలకు తెలియజేయనునట్టు చెప్పారు. బైక్ ర్యాలీ బహిరంగ సభలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం కోసం బిజెపి కార్యకర్తలు పనిచేయాలని సంపత్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబెర్ పుప్పాల రఘు, అసెంబ్లీ కన్వీనర్ గౌతమ్ రెడ్డి, మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, గంగిశెట్టి రాజు, జీడీ మల్లేష్, తిరుపతి రెడ్డి, జిల్లా మోర్చా జనరల్ సెక్రటరీ ఆకుల రాజేందర్, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్, ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ సందర్శన..



**జమ్మికుంట, నవంబర్ 29( మన వార్త):**
పాత వ్యవసాయ మార్కెట్ లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు సందర్శించారు. కేంద్రం లో సిబ్బంది తిరుపతి తో మాట్లాడి ఏకం ధాన్యాన్ని ఏ ధరకు కొంటున్నారో, కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. వారు దొడ్డు రకం ధాన్యం ని %ూ%- గ్రేడ్ సాధారణ గ్రేడ్ 2320 కి, సాధారణ గ్రేడ్ -2300 క్వింటాల్ మరియు సన్న రకం ధాన్యం 2300 లతో పాటు 500 బోనస్ కు కొనుగోలు చేస్తున్నారని సిబ్బంది విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు ఇ.కీర్తి ,ప్రతిభ,జోష్నవి.ఎస్.కీర్తి,కీర్తన, రక్షిత, షీబా, కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు .

## మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మున్సిపల్ ఛైర్పర్సన్ అడవుల జ్యోతి లక్ష్మణ



**జగిత్యాల, నవంబర్ 29 ( మన వార్త ప్రతినిధి సాకేత)**
జగిత్యాల పట్టణ హాల్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్మన్ అదువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని రక్త దాతలకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం ఉత్సాహం గా సేవా కార్యక్రమాలు చేయటం చాలా సంతోషంగా ఉందని వారిని అభినందించాలని ఎమ్మెల్యే అన్నారు. ఆధ్వర్యం లో సేవ కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా ఉండాలని దూర ప్రాంతాల వారికి, పేద ప్రజలకు ఉచిత వైద్య సేవా కార్యక్రమాలతో అండగా నిలవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా రక్త దాతలు,నిర్వాహకులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అధ్యక్షులు డా. హేమంత్,కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, డా. సుధీర్,డా. నాగరాజు,వైద్యులు,రక్త దాతలు,తదితరులు,పాల్గొన్నారు.

## గౌడ సంఘం మండల అధ్యక్షునికి సన్మానం..



**జమ్మికుంట, నవంబర్ 29( మన వార్త):**
తెలంగాణ గౌడ సంఘం జమ్మికుంట మండల అధ్యక్షునిగా ఎన్నికైన పంజాల అజయ్ గౌడ్ ను దేశిని కోటి, వీరన్న, సుంకరి రమేష్, గడ్డం దీక్షిత్, ఇంగిలి రామారావు, సలీం, ముద్దమల్ల రవి, కిరణ్ గౌడ్ లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## హుజుర్ నగర్ నియోజకవర్గం లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన



**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..**
**హుజూర్ నగర్ నవంబర్ 29 మన వార్త**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో పలు మండలాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నీటిపారుదల శాఖ మంత్రి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పాలకవీడు మండలం అలింగాపురంలో రూ.30 కోట్లతో చేపడుతున్న రహదారి పనులకు నేరేడుచర్ల టు దూపడు ఆర్ అండ్ బి రోడ్డుకు శంకుస్థాపన 11 కోట్లతో నేరేడుచర్ల మున్సిపాలిటీకి మంచినీటి సరఫరా పథకం శంకుస్థాపన రెండు కోట్ల 45 లక్షల తో బోర్గాల తండా సోమప్ప దేవాలయం పి ఆర్ బి టి రోడ్డు శంకుస్థాపన మూడు కోట్ల 64 లక్షలతో నేరేడుచర్ల దాచారం పిఆర్ రోడ్డు నుండి చిల్లేపల్లి సోమవారం ఆర్ ఎం బి రోడ్డు వరకు వయా గంటావరం గూడెం పి ఆర్ బి టి రోడ్ శంకుస్థాపన రెండు కోట్ల మూడు లక్షలతో కల్లూరు నుండి లాల్ లక్ష్మాపురం మేడారం బ్రిడ్జి వరకు పి ఆర్ బి టి రోడ్డు శంకుస్థాపన 50 లక్షలతో వేళ్లవారిగూడెం టు కోటయ్య గూడెం పి ఆర్ బి టి రోడ్డుకు శంకుస్థాపన రెండు కోట్ల ఒక లక్షలతో నేరేడుచర్ల నుండి ఆర్ అండ్ బి రోడ్డు కోదండరాంపురం వరకు వయా స్మశాన వాటిక పి ఆర్ బి టి రోడ్డు శంకుస్థాపన రెండు కోట్ల 75 లక్షలతో బక్కయ్య గూడెం నుండి గడ్డిపల్లి పి ఆర్ బి టి రోడ్డుకు శంకుస్థాపన రెండు కోట్ల 8 లక్షలతో పాత నేరేడుచర్ల నుండి బట్టువానికుంట నుండి చింతకుంట పి ఆర్ బి టి రోడ్డుకు శంకుస్థాపన ఒక కోటి ఏడు లక్షలతో మిర్యాలగూడెం హుజూర్ నగర్ రోడ్డు నుండి నేరేడుచర్ల జాన్ పాడు ఆర్ఎంబి రోడ్డు వయా అన్నపూర్ణ రైస్ మిల్ 14 కిలోమీటర్లు శంకుస్థాపన 70 లక్షలతో దాచారం ఎన్ఎస్పీ కాలవ శ్రీరామ్ నగర్ వరకు పి ఆర్ బి టి రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రివర్యులు చేసి మాట్లాడారు. జనవరి, ఫిబ్రవరి నెలలో స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతాయని, హుజూర్ నగర్ కోదాడరెండు నియోజకవర్గాలలో స్థానిక ఎన్నికలలో క్లీన్ సీప్ చేయాలని కార్యకర్తలను కోరిన మంత్రి15రోజుల్లో రైతు రుణమాఫీ పూర్తి చేస్తామని, నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి హుజూర్ నగర్ సిఐ చరమందరాజు హుజూర్ నగర్ ఎస్ ఐ ముత్తయ్య పాలకీడు ఎస్సై గరిడేపల్లి ఎస్సై నేరేడుచర్ల ఎస్సై హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్. గెలిచినా రవి వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మున్సిపాలిటీ కౌన్సిలర్లు డిగ్రీ అండ్ ఇంటర్ కాలేజీ ప్రిన్సిపల్ కాలేజీ లెక్చరర్లు కాలేజీ విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**శాయంపేట మన వార్త (నవంబర్ 29)** బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆమరణ నిరాహార దీక్ష 15 సంవత్సరాలు గడిచిన సందర్భంగా శుక్రవారం శాయంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయటం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ అహర్నిశలు కృషి చేశారని ఆంధ్ర పాలకులు చేస్తున్న దోపిడీని పసిగట్టి మన నీళ్లు నిధులు నియామకా లు ఆంధ్ర ప్రజలు ఏ విధంగా దోచుకు తింటున్నారని గుర్తించి 2001లో టిఆర్ఎస్ పార్టీని ఆవిర్భవించి 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం 2009 నవంబర్ 29 కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్షకు పూనుకొని కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా గాంధీచే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ప్రకటన డిసెంబర్ 9 చేయించిన ఘనత కేవలం కేసీఆర్ కు దక్కుతుందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు పొడి శెట్టి గణేష్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బలిజ నరసింహా రాములు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ కార్యదర్శి ఎం డి రాజ్ మహమ్మద్ కోలా మచ్చం, మారపల్లి సదానందం,నమిత బాజీ అశోక్, గజ్జి రమేష్, పొడి శెట్టి శివ, గుండారపు మహేందర్, కుతాటి రమేష్, మిరగుత్తి కర్ణాకర్, జిల్లా యూత్ నాయకులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి,అరకిల్ల వెంకట్, బాసాని సాంబమూర్తి, పురాణం రమేష్, ఎండి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ ఎదురుగట్ల అజయ్ కి అభినందనల వర్షం



గత రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ పాలనలో లోపాలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో వేములవాడ నియోజకవర్గానికి చెందిన చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన ఎదురుగట్ల అజయ్ పై స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభినందనల వర్షం కురిపించారు. ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా ప్రభావం ప్రజలపై అధికంగా ఉండటంతో అదే స్థాయిలో రాజకీయ పార్టీల నాయకులు సోషల్ మీడియాను అందిన కాడికి విస్తృతంగా వినియోగించుకుంటున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీకి సంబంధించి కూడా ఎదురుగట్ల అజయ్ గత ఎన్నికల్లో ఆది శ్రీనివాస్ విజయానికి కీలకంగా వ్యవహరించాడు. గత సార్వత్రిక ఎన్నికల్లో గల్ఫ్ దేశంలో ఉండి సోషల్ మీడియాలో చురుకుగా తనదైన పాత్ర పోషించిన అజయ్ ప్రస్తుతం గల్ఫ్ నుంచి తిరగొచ్చి తమ ప్రియతమ నేత ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే కావడంతో పాటు ప్రభుత్వ విఫ్ గా రాష్ట్ర ప్రజలకు సేవలు అందించడంతో ఎంతో సంతోషంతో ఆయనను ఆత్మీయంగా కలుసుకొని తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ ఆత్మీయ కలయికలో వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి న్యాత నవీన్ కాంగ్రెస్ పార్టీ యువ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టులందరికీ 10 లక్షల జీవిత బీమా కల్పించాలి




**-టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగొని.....**
**వేములవాడ నవంబర్ 29 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
నిర్మల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా చౌహాన్ సుదర్శన్ , ప్రధాన కార్యదర్శిగా జి సురేష్ , కోశాధికారిగా సిహెచ్ నరసయ్య తో పాటు 10మందితో జిల్లా కార్యవర్గం ఎన్నిక. ఉద్యోగ నిర్వహణలో ప్రతినిత్యం అహర్నిశలు కృషి చేస్తూ ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న పాత్రికేయుల కోసం 10 లక్షల రూపాయల జీవిత బీమా సదుపాయం కల్పించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగొని అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ నిర్మల్ జిల్లా జర్నలిస్టుల కమిటీ సమావేశం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సమావేశంలో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ ఉపాధ్యక్షుడు, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ అధ్యక్షుడు పురుషోత్తం నారగొని మాట్లాడుతూ,మరియు తప్పుడు కేసుల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఈ చట్టం తీసుకురావాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల కీలక ప్రసంగం చేశారు. సంస్థ యొక్క లక్ష్యాలు, విధి విధానాలను సభ్యులకు వివరించారు. సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాజ్ పటేల్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చింతలపల్లి బాపురెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి జి నరేష్, ఉపాధ్యక్షులు డి రాజేందర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన డిమాండ్ల పై మాట్లాడుతూ చిన్న పత్రికలను తక్షణమే గుర్తించి, వాటిని ఎమ్ప్యానెల్‌మెంట్‌లో చేర్చాలని కోరారు. సంక్షేమ పథకాలలో యూనియన్ల జోక్యం లేకుండా చూడాలి.